

కుల్దీప్ నయ్యర్

# కథనాల వెనుక కథలు

అనుసృజనం

ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

# కథనాల వెనుక కథలు

కుల్దీప్ నయ్యర్

అనుసృజనం

**ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్**

ప్రచురణ

లోక్‌నాయక్ ఫౌండేషన్

విశాఖపట్టణం



**Kathanaala Venuka Kathalu**

© Dr. Yarlagadda Laxmiprasad

First Print: 2007
Second Print: 2008

Price: Rs. 100, $10

*Book production*
**T. Muralidhar Gowd**

*Published by*
**Loknayak Foundation**
Engineering College staff quarters
Andhra University, Visakhapatanam - 530 031
Cell: 9849067343

*Type set*
**Andhra Mahila Sabha, Literacy House**
OU Road, Hyderabad - 500 007
Ph: 27096464, 27098406

*Printed at*
**Vipla Computer Services**
*(Designers & Multi Colour Offset Printers)*
Nallakunta, Hyderabad - 500 044.
Ph: 2767 7078, 2767 6910, 2765 4003

*Sole Distributors*
**Surya Prachuranalu**
37/202. Rammohan Towers
Huda Complex, Saroornagar
Hyderabad-500 035; Ph.040-2404 7889

# అంకితం



మూడున్నర దశాబ్దాలుగా
నా రచనా వ్యాసంగానికి ప్రేరణ, ప్రోత్సాహాన్ని అందిస్తున్న
ఆత్మీయ మిత్రులు, హితైషి,
విఖ్యాత మనో, రాజకీయ విశ్లేషకుడు, పత్రికారచయిత
**శ్రీ చల్లగుళ్ల నరసింహారావు**కు

**అభిమానంతో...**
**లక్ష్మీప్రసాద్**

# కథనాక్రమం


పేజీ నం.

నిజం చెప్పడం ఆయన నైజం - ఎస్. జైపాల్‌రెడ్డి VII

ఆదర్శ పాత్రికేయుడు - ముప్పవరపు వెంకయ్యనాయుడు IX

మనవి - ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ XIII

ఉపోద్ఘాతం - కుల్దీప్ నయ్యర్ XV

**దేశ విభజన**

1. 30 జనవరి 1948 3
2. జిన్నాతో అనుకోని సమావేశం 8
3. దేశ విభజనలో మౌంట్ బాటెన్ పాత్ర 12
4. రాడ్ క్లిఫ్ అవార్డు 18
5. దేశవిభజన పర్యవసానాలు 24

**నెహ్రూ రోజులు**

6. హిందీ భాష స్థాయి 31
7. నెహ్రూ వారసుడికోసం పోరు 41

**ప్రధానమంత్రిగా శాస్త్రి**

8. యుద్ధపు తొలి ప్రకంపనలు 49
9. చొరబాటుదారులతో వ్యవహారం 54
10. ఎదురుదాడి 59
11. విచారణలు, వెల్లడులు 64
12. వార్త మూలాన్ని కనిపెట్టడం 69
13. తాష్కెంట్ ఒడంబడిక 73
14. తాష్కెంట్‌లో మరణం 79
15. శాస్త్రి వారసులు 86

**ఇందిర రాజ్యం**

16. పాత తరంతో ఇందిర ఢీ 93
17. రాష్ట్రపతి పదవికోసం పోరాటం 97
18. నిజలింగప్ప డైరీ 101
19. న్యాయవ్యవస్థను మచ్చిక చేసుకోవడం 106
20. విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారం 110

**ఎమర్జెన్సీ రోజులు**

21. సంకెళ్ళలో దేశం 117
22. ఎమర్జెన్సీ అంతం 121
23. న్యాయవ్యవస్థ అవహేళన 125
24. నెరవేరని జె.పి. కల 129
25. శిథిలాలనుంచి పునర్నిర్మాణం 133

**ఉపఖండంలో ప్రకంపనలు**

26. పాకిస్తాన్ అణుబాంబు పితామహుడు 139
27. పత్రికా సంచలనాలు 144
28. రంగంలో దిగిన అగ్రరాజ్యాలు 148
29. బంగ్లాదేశ్ యుద్ధం 153
30. బంగ్లాదేశ్ జననం 157
31. సిమ్లా ఒప్పందం 161
32. ఒక ప్రధానమంత్రి హత్య 166
33. జయవర్ధనే, తమిళ పులులు 171
34. బస్సుదౌత్యం 175

# నిజం చెప్పడం ఆయన నైజం

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో ఎందరో అత్యుత్తమ పాత్రికేయులు జర్నలిజంలో ప్రవేశించారు. స్వాతంత్రం ప్రసాదించిన ఈ పాత్రికేయుల్లో శ్రీ కుల్దీప్ నయ్యర్ కూడా ఒకరని మనం నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. సత్యాలు చెప్పడమే తమ లక్ష్యంగా భావించి, అందుకు పరితపించినందుకు ఆయనకీ విశిష్టత దక్కింది. నిజానికి పాత్రికేయ వృత్తిలో సత్యాలకన్నా ముఖ్యమైనదేమీ లేదు. వ్యాఖ్యానాల కన్నా, సత్యాల పట్లనే పాఠకులు ఎక్కువ ఆసక్తి కనబరుస్తారు.

స్వతంత్ర భారతం అవతరించడం, శ్రీ కుల్దీప్ నయ్యర్ జర్నలిజంలో ప్రవేశించడం దాదాపు ఒకేసారి జరిగింది. అందువల్ల గత ఆరు దశాబ్దాలుగా జాతీయ స్థాయిలో జరిగిన ప్రతి ముఖ్యమైన ఘటనకు ఆయన ప్రత్యక్ష సాక్షిగా నిలిచారు. నిజాలను సేకరించేందుకు ఒకవైపు ఎంతో కృషి చేస్తూనే మరోవైపు వాటి పై తన వ్యాఖ్యానాలు చేసేందుకు కూడా ఆయన ఎప్పుడూ వెనుకాడలేదు. అత్యంత ముఖ్యమైన పరిణామాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూనే నిజాలను, వ్యాఖ్యలను కలగాపులగం చేయకుండా జాగ్రత్తపడడం ఆయన లక్షణం.

ఈ పుస్తకంలో ఆయన తాను విలేకరిగా ఉన్నప్పుడు కూపీ లాగిన కథనాలగురించి తెలిపేందుకు ప్రయత్నించారు. ఉత్తమ పాత్రికేయుడు కావాలని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకం ఇది. అంతే కాదు, చరిత్రలో జరిగిన అత్యంత ముఖ్యమైన విషయాలను ఆయన తన కథనాల్లో రికార్డు చేశారు. అంతే కాదు. ఈ కథనాల్లో గత ఆరు దశాబ్దాల దేశ చరిత్ర, జాతీయ రాజకీయాల గమనం ఎలా ఉండేదో మనకు అర్థమవుతుంది.

శ్రీ కుల్దీప్ నయ్యర్ వెలిబుచ్చిన అభిప్రాయాలు, ప్రకటించిన తీర్పులతో అందరూ ఏకీభవించాలని ఎక్కడా లేదు. అయితే ఆయన నిజాలనుకున్న వాటితో విభేదించడం కూడా కష్టం. అత్యంత వివాదాస్పద విషయాలపై దృఢమైన అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు ఆయన ఎప్పుడూ తటపటాయించలేదు. అందువల్ల ఆయన పుస్తకం భవిష్యత్ చరిత్రకారులకు ఒక ముఖ్యమైన ఆధారంగా ఉపయోగపడుతుంది.



శ్రీ కుల్దీప్ నయ్యర్‌కు ఆంగ్లభాషపై బలమైన పట్టు ఉంది. అయితే ఆయన సరళమైన భాషలో ముక్కు సూటిగా తన భావాలను వ్యక్తం చేయడం శైలిగా మార్చుకున్నారు. అదే ఆయనకున్న ప్రత్యేకత. ప్రతి ఒక్కరు చెప్పే అభిప్రాయాలను వినడం ఆయన నైజం. అదే సమయంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం అన్న రెండు ప్రధాన స్వేచ్ఛావాద సూత్రాలకు ఆయన స్థిరంగా కట్టుబడ్డారు.

ప్రజాస్వామ్యం పట్ల ఆయనకున్న ప్రేమను ఈ పుస్తకం వ్యక్తం చేసినప్పటికీ హిందూ మతతత్వ వాదానికి వ్యతిరేకంగా ఆయన పోరాడిన ఘట్టాల్ని ఇందులో రికార్డు చేయలేదు. గత రెండు దశాబ్దాలుగా ఆయన మైనారిటీల హక్కులకోసం పోరాడుతున్నారు. ఈ విషయంలో ఆయన నిర్వహించిన పాత్ర గురించి ఆయన భవిష్యత్తులో ప్రచురించే రచనల్లో రికార్డు చేస్తారని నేను ఆకాంక్షిస్తున్నాను.

శ్రీ కుల్దీప్ నయ్యర్ పుస్తకాన్ని తెలుగులో అనువదించడం ద్వారా తెలుగు ప్రజలకు శ్రీ లక్ష్మీప్రసాద్ ఎంతో మేలు చేశారు. రాష్ట్ర ప్రజల రాజకీయ చైతన్య స్థాయిని ఇనుమడింపచేయడంలో శ్రీ లక్ష్మీప్రసాద్ అనువాదం ఎంతో ఉపకరిస్తుంది.

**ఎస్. జైపాల్‌రెడ్డి**

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి

# ఆదర్శ పాత్రికేయుడు

భారత ఉపఖండంలో పేరెన్నిక గన్న పాత్రికేయులలో శ్రీ కుల్దీప్ నయ్యర్ ఒకరు. ఇలా పేర్కొనడానికి కావలసిన అర్హతలు ఆయనకున్నాయి. భారతదేశంలో పత్రికారంగం స్వాతంత్ర్య సముపార్జనే ధ్యేయంగా కథనాలు రాసే దశ నుంచి ఇప్పటి ఆధునిక జర్నలిజం వరకు శ్రీ కుల్దీప్ నయ్యర్ ఒక వారధి వంటివారు. పాత్రికేయుడుగా అయితేనేమి, పత్రికా సలహాదారుడుగానైతేనేమి, ఆధునిక భారతావనిలో చోటు చేసుకున్న కీలక ఘట్టాలను అతి సన్నిహితంగా, కొన్ని సందర్భాలలో ఒక పాత్రధారిగా కూడా ఆయన గమనించారు. అందుకే, అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆయన చేసే కథనాలు ఆద్యంతం ఆసక్తికరంగా, వినూత్నంగా, సమాచార భరితంగా వుంటాయి. సరిగ్గా ఈ ప్రత్యేకతే, శ్రీ కుల్దీప్ నయ్యర్ కథనాలు దేశంలోని అన్ని భాషలలో అనువాదమయ్యేలా చేసింది. విదేశీ పత్రికలు కూడా ఆయన కథనాల పట్ల ఆసక్తి కనబరుస్తున్నాయంటే పాత్రికేయుడుగా ఆయనకున్న స్థానాన్ని మనం అంచనా వేయవచ్చు.

విశ్వవిద్యాలయ విద్యార్థి దశ నుంచి నేను ఆసక్తితో చదివే రచయితలలో శ్రీకుల్దీప్ నయ్యర్ ఒకరు. కొన్ని సందర్భాలలో ఆయన భావాలతో నేను ఏకీభవించ లేదు. మరికొన్ని సందర్భాలలో విభేదించాను కూడా. కానీ చిత్తశుద్ధి, సుదీర్ఘ అనుభవంతో శ్రీ కుల్దీప్ నయ్యర్ చేసే రచనలు పరిపక్వతతో కూడి వుంటాయి. భావం భావంగా, కథనం కథనంగా వ్యక్తపరుస్తూ 'న్యూస్' (వార్త)కు 'వ్యూస్' (భావాలు)కు మధ్య గౌరవప్రదమైన లక్ష్మణరేఖ పాటిస్తున్నందువల్లనే భారతదేశం గౌరవించదగిన పత్రికా రచయితలలో శ్రీ కుల్దీప్ నయ్యర్ ఒకరయ్యారు. శ్రీ కుల్దీప్ నయ్యర్ కథనాలు 'ఈనాడు' దినపత్రికలో 'లోగుట్టు' శీర్షిక ద్వారా తెలుగు పాఠకులకు కూడా చిరపరిచితం. సహజంగానే అటువంటి పాత్రికేయుడి కలం ద్వారా వెలువడే వివిధ చారిత్రక సంఘటనలు, తెరవెనుక రాజకీయాలనూ ఆవిష్కరించే 'కథనాల వెనుక కథలు' ఆసక్తిని రేకెత్తిస్తాయి. ముఖ్యంగా, స్వాతంత్ర్యానంతరం జరిగిన వివిధ ఘట్టాలను కొందరు 'వ్యక్తుల' శైలిని మరింత క్షుణ్ణంగా అవగతం చేసుకోవడానికి ఈ పుస్తకం దోహదపడుతుంది.



స్వాతంత్ర్యానంతరం భారత్ నుంచి పాకిస్తాన్ వేరుపడే సమయంలో జన్మస్థలమైన సియాల్‌కోట్ నుంచి వలస వచ్చిన శ్రీ కుల్దీప్ నయ్యర్ అన్యమనస్కంగానే పత్రికారంగంలో అడుగుపెట్టినా, మహాత్మాగాంధీ హత్యోదంతాన్ని రక్తపు చుక్కల తడికూడా ఆరని దశలో చూసిన ఆయన మహాత్మాగాంధీ ఆశయాలను, విలువలను ప్రచారం చేయడానికి పత్రికారంగాన్ని ఒక మాధ్యమంగా ఎంచుకున్నారు. ఇప్పటి తరానికి ఇది హాస్యాస్పదంగా తోచవచ్చునేమోగానీ, స్వాతంత్ర్యం వచ్చేవరకూ అదే లక్ష్యంగా పనిచేసిన పత్రికలు, పాత్రికేయులకు ఆ తర్వాత కూడా లక్ష్యసాధనకు ఎంచుకోతగ్గ అంశమే 'గాంధీయిజం', అదే 'మహాత్మ గాంధీయిజం'. వివిధ సంఘటనలను వాటి పర్యవసానాలను దూరదృష్టితో చూడడం వంటి అతి ముఖ్యమైన పాత్రికేయ లక్షణాన్ని శ్రీ కుల్దీప్ నయ్యర్ పుణికి పుచ్చుకున్నారు. భారత్ - పాక్‌ల మధ్య జలవివాదాల అంశం, హిందీ భాష అమలు మీద 1965లో అప్పటి ప్రభుత్వం అత్యుత్సాహం, ఇప్పుడు మనం అనుభవిస్తున్న పర్యవసానాలను ఆయన ముందే ఊహించారు.

భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ పత్రికారంగం జన్మహక్కు. స్వతంత్ర భారతదేశం మూడు పదులలో వుండగా, అభివృద్ధిని విస్మరించిన పాలకులు ప్రజలలో విశ్వాసం కోల్పోతూ వాస్తవాన్ని జీర్ణించుకోలేక రాజ్యాధికారాన్ని శాశ్వతం చేసుకోవడానికి చేసిన ప్రయత్నమే అత్యవసర పరిస్థితి విధింపు. ప్రజాభిప్రాయం బలపడకుండా వుంచడానికి, పత్రికలు దానికి దోహదపడకుండా వుండడానికి కలంపై ఝుళిపించిన కత్తికి ఎందరో బలయిపోయారు. ప్రజాస్వామ్యం అపహాస్యానికి గురయింది. అప్పటి పాలకులు శ్రీ కుల్దీప్ నయ్యర్ ను సైతం బందీని చేశారు. అత్యవసర పరిస్థితిలో భావవ్యక్తీకరణకు చోటులేదని చెప్పడానికి - యువతరం పత్రికారంగాన్ని ఉపాధిగా ఎంచుకోవద్దని చెబుతూ శ్రీ కుల్దీప్ నయ్యర్ రాసిన ఒక కథనం అప్పటి వాతావరణానికి అద్దం పట్టింది.

ఆధునిక భారతదేశంలో కుటుంబపాలనకు బీజాలను కూడా శ్రీ కుల్దీప్ నయ్యర్ దగ్గరి నుంచి గమనించారు. అప్పటి అధికార పార్టీ నేతలు ఒక వ్యక్తిని అందలం ఎక్కించడానికి పడిన పాట్లు, ఆ తర్వాత ఆ వ్యక్తినుంచి తాము, దేశమూ ఎదుర్కొన్న కష్టాలు కూడా వివిధ కథనాల ద్వారా దేశ రాజకీయ పరిశీలకులకు, పాఠకులకు సుపరిచితం. ఈ పాత్రల అంతరంగాలను శ్రీ కుల్దీప్ నయ్యర్ ఈ 'కథనాల వెనుక

కథలు' గ్రంథంలో వివరించారు. ఒక అధికార పార్టీ అధ్యక్షుడు తన డైరీని సైతం ఇచ్చి తన అంతరంగాన్ని వ్యక్తపరచడానికి సిద్ధపడ్డారంటే ఆ పార్టీలో లుప్తమైన అంతర్గత 'ప్రజాస్వామ్యం' విలువలు, అదే సమయంలో శ్రీ కుల్దీప్ నయ్యర్ పాత్రికేయ విలువల నిబద్ధత పట్ల వారికున్న నమ్మకం స్పష్టమవుతాయి.

శ్రీ కుల్దీప్ నయ్యర్ తనకు వార్తా వనరులుగా వున్న వారి సంక్షేమం సర్వదా కోరారు. ఇద్దరు ముఖ్యమంత్రులపై వేర్వేరు సందర్భాలలో జరిగిన విచారణ కమీషన్ వ్యక్తపరిచిన అభిప్రాయాలను పాత్రికేయుడుగా సేకరించినపుడు గానీ, విశాఖ ఉక్కు కర్మాగారం స్థాపనపై కేబినెట్ మంత్రుల నుంచి వార్తాసేకరణలో గానీ, అత్యవసర పరిస్థితి ఎత్తివేతను ధ్రువపరచుకోవడంలో గానీ, పాకిస్తాన్ అణుబాంబు నిర్మాణ సామర్థ్యం గురించి వార్తాసేకరణలో, బాహ్య ప్రపంచానికి వెల్లడించే సందర్భంలో శ్రీ కుల్దీప్ నయ్యర్ పూర్తిగా పాత్రికేయ విలువలకు కట్టుబడి, సమయానుకూల చతురత ప్రదర్శించారు. అందుకే సిమ్లా ఒప్పందానికి ముందు పొరుగు దేశాల నేతల మనోభావాలను చదవడానికి కూడా ఈయనే ఉపయోగపడ్డారు.

పాత్రికేయుడుగా, పత్రికా సలహాదారుడుగా శ్రీ కుల్దీప్ నయ్యర్ నిబద్ధత పాటించడం వల్లే ఆయనకు గౌరవం లభిస్తున్నది. పాత్రికేయులు పాటించవలసిన విలువలపై ఆయన ఎన్నడూ రాజీపడలేదు. అత్యున్నత పదవులు, గౌరవాలు ఎరచూపినప్పటికీ వార్తలు రాయడమే గానీ, విచారణ జరపడం పాత్రికేయుల విధికాదన్న శ్రీ కుల్దీప్ నయ్యర్ విశ్వాసం ఈనాటి పాత్రికేయులకూ ఆదర్శం.

శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ నాకు విద్యార్థి కాలం నాటి సహచరులు, ప్రియమైన మిత్రులు. తెలుగు, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం సంపాదించి తన ప్రజ్ఞాపాటవాలను పదిమందికి ఉపయోగపడేలా నిరంతరం కృషి చేసే గర్వించతగిన మిత్రులు. ఇప్పటికే శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి జీవితం, శ్రీ అద్వానీగారి 'అత్యవసర పరిస్థితి నాటి డైరీ' వంటి అనువాదాలు, అనేకమంది జీవిత చరిత్రలను, 'ద్రౌపది' వంటి రచనలు చేసి తన కత్తికి రెండువైపులా పదునేనని నిరూపించుకున్నారు. 'కథనాల వెనుక కథలు' వంటి ఆసక్తికర గ్రంథాన్ని తెలుగులోకి అనువదించి, దేశ రాజధానిలో అధికార కేంద్రాలలో, రైసినా హిల్స్ ఎర్రటి భవనాలలో జరిగిన వివిధ సంఘటనల నేపథ్యాలను, పర్యవసానాలను తెలుగు పాఠకులకు అందించేందుకు శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ చేసిన ప్రయత్నం అభినందనీయం. ఎంతటి మహోన్నత



రచనలయినా, ముఖ్యమైన గ్రంథాలయినా సమాచారాన్ని ప్రజలకు, భావితరాలకు పంచకపోతే అవి నిష్ఫలమవుతాయి. సువిశాల, వైవిధ్యభరితమైన భారతావనిలో భావ వ్యక్తీకరణలో భాషే అడ్డంకి. ఉత్తరాది భావాలు దక్షిణాదికి చేరినప్పుడు; దక్షిణ భారతీయుల అనుభవం ఉత్తర భారతీయులకు అవగతమైనప్పుడు; పూర్వ, పశ్చిమాల ఆలోచనలు నలుచెరగులా చేరినపుడే భారతదేశ సమైక్యత పరిఢవిల్లుతుంది. ఈ బృహత్తర యజ్ఞంలో శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఆసక్తికరంగా చేసిన ఈ అనువాదం చంద్రునికో నూలుపోగు కాగలదని భావిస్తున్నాను.

**ముప్పవరపు వెంకయ్యానాయుడు**

పార్లమెంట్ సభ్యుడు, బిజెపి పూర్వ అధ్యక్షుడు

# మనవి

**1996**లో నేను రాజ్యసభలో ప్రవేశించినప్పుడు శ్రీ కుల్దీప్ నయ్యర్ కూడా సభలో ఉన్నారు. పలు పత్రికలకు సంపాదకుడుగా ప్రముఖ పత్రికారచయితగా గణుతికెక్కి, లండన్‌లో భారత హైకమిషనర్‌గా పనిచేసిన వ్యక్తితో పాటు రాజ్యసభ కార్యకలాపాల్లో పాల్గొనడం నేను ఇప్పటికీ గర్వకారణంగా భావిస్తాను. నిజానికి నేను చిన్నప్పటినుంచే శ్రీ కుల్దీప్ నయ్యర్ రచనలను చదువుతూ ఉండేవాడిని. నా రాజకీయ చైతన్యం మెరుగుపడడానికి కారణమైన రచనల్లో ఆయన రచనలు కూడా ఉన్నాయి. ఒక రాజకీయ విద్యార్థిగా, సాహిత్యం, జర్నలిజం పట్ల నాకున్న అభిరుచి పట్ల శ్రీ కుల్దీప్ నయ్యర్ రచనలు ఆసక్తిగా చదువుతూ ఉండేవాడిని.

శ్రీ కుల్దీప్ నయ్యర్ పాత్రికేయ వృత్తిలో తలపండిన జర్నలిస్టు, గాంధీజీ హత్యనుంచి లాహోర్ బస్ యాత్ర వరకు దాదాపు ఆరు దశాబ్దాల ఘటనలను రికార్డు చేసిన అనుభవం ఉన్న మేధావి. ఒక సంఘటన ఎందుకు జరుగుతుందో, దాని పూర్వాపరాలు, లోతు ఏమిటో ఆయన చాలా అలవోకగా పసిగట్టగలరు. చాలా సరళమైన భాషలో ఎంతో క్లిష్టమైన విషయాలను ఆయన మనముందుంచ గలరు.

జర్నలిస్టు ఎప్పుడూ ప్రజల పక్షం ఉండాలని భావించే ఒక తరం మేధావుల్లో శ్రీ కుల్దీప్ నయ్యర్ ఒకరు. గాంధీజీ నమ్మిన సత్యం, అహింసలను నేటికీ నమ్మేవారు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నిస్తే వారిలో ముందు వరుసలో ఆయన ఉంటారు. శ్రీ కుల్దీప్ నయ్యర్‌కు సిద్ధాంతాలు లేవు. గాంధీయవాదమే ఆయనకు ఆదర్శం. వ్యక్తులను ఆయన గౌరవించినప్పటికీ ఏ పార్టీ పట్ల ఆయనకు వ్యక్తిగత అభిమానాలు లేవు. అందుకే ఆయన అత్యయిక పరిస్థితిని ఎంతగా ద్వేషించారో, గుజరాత్ అల్లర్లనీ అంతగా వ్యతిరేకించారు. ఇప్పటికీ ప్రజా సమస్యలపై వీధుల్లో ఎవరు గొంతెత్తినా, ఆయన వారి పక్షాన నిలుస్తారు. అన్యాయాన్ని ఖండించమని ఎవరు కోరినా ఆయన అందుకు ఏ మాత్రం వెనుకాడరు. రాజ్యసభలో ఆయన అనేక విషయాలపై మాట్లాడుతుంటే, ఆయన గొంతులో ధ్వనించే నిజాయితీని, స్పష్టతను చూసి నేను ఆశ్చర్యపోయేవాడిని. నన్ను కూడా ప్రజా సమస్యలపై మాట్లాడమని ఆయన ప్రోత్సహించేవారు. అత్యయిక పరిస్థితి విధించినప్పుడు విద్యార్థిగా నేను దానిని వ్యతిరేకించానంటే అందుకు ప్రేరణ శ్రీ కుల్దీప్ నయ్యర్ వంటి స్వేచ్ఛాజీవులే. తన తోటి జర్నలిస్టులను ప్రెస్‌క్లబ్ వద్ద పోగుచేసి నిరసన తెలిపిన వ్యక్తి ఆయన. ఎమర్జెన్సీపై ఆయన రాసిన 'తీర్పు'ను చదివి నేనెంతో ఉత్తేజితుడనయ్యాను.



శ్రీ కుల్దీప్ నయ్యర్ తన ఆరు దశాబ్దాల పాత్రికేయ వృత్తిలో వెలుగులోకి తెచ్చిన కొన్ని ముఖ్యమైన చారిత్రక ఘటనలను పుస్తకంగా ప్రచురించారని తెలిసి నాకు వెంటనే ఆ పుస్తకాన్ని తెలుగులోకి అనువదించాలన్న కోరిక కలిగింది. హిందీ, ఇంగ్లీషు భాషలనుంచి ఉత్తమ రచనలు తెలుగులోకి తేవడం, తెలుగులోని ఉత్తమ గ్రంథాలను హిందీలోకి అనువదించడం, ఆ రకంగా వివిధ భాషలు మాట్లాడే వారి మధ్య భావ సారూప్యత ఏర్పరచడం, తద్వారా జాతీయ సమైక్యతకు దోహదం చేయడం లక్ష్యాలుగా అనువాద రంగంలో నేను గత కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్నాను. ఈ కృషిలో భాగంగా శ్రీ కుల్దీప్ నయ్యర్ రచించిన 'స్కూప్'ను 'కథనాల వెనుక కథలు' అన్న పేరుతో నేను తెలుగులోకి అనువదించాను.

'కథనాల వెనుక కథలు'లో మనకు గాంధీజీ హత్య, దేశ విభజన, హిందీ రాజభాషగా మారడం, లాల్‌బహదూర్ శాస్త్రి మరణం, ఇందిరాగాంధీ పాలన, అత్యయిక పరిస్థితి, జనతా రాజకీయాలు, సిమ్లా ఒప్పందం, భారత పాక్ సంబంధాలు మొదలైన అనేక ఆసక్తికరమైన ఘటనలు కనిపిస్తాయి. విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారం నెలకొల్పాలని కేంద్రం నిర్ణయం తీసుకున్న విషయాన్ని తొలుత వెలుగులోకి తెచ్చింది శ్రీ కుల్దీప్ నయ్యరే అని మనకు అర్థమవుతుంది. ఆయన రికార్డు చేసిన అనేక ముఖ్యమైన ఘటనలు దేశ చరిత్రను నిర్దేశించాయి. అందువల్ల ఈ పుస్తకం చదువుతుంటే మనకు చరిత్రతో పాటు పయనిస్తున్న అనుభూతి కలుగుతుంది. ఒక ప్రగాఢమైన రాజకీయ అవగాహన కూడా మనలో ఏర్పర్చేందుకు శ్రీకుల్దీప్ నయ్యర్ అంతర్లీనంగా ప్రయత్నించారు. ఎలాంటి ఆంగ్ల పాండిత్యాన్ని ప్రదర్శించకుండా చాలా సులభమైన భాషలో రచించడం ఆయన శైలి. అందుకే ఆయన రచనను నేను తెలుగులో అంతే సులభమైన భాషలో అనువదించేందుకు ప్రయత్నించాను. ఇందులో ఏమైనా తప్పులుంటే అందుకు నేనే పూర్తి బాధ్యుడిని.

అడిగిన వెంటనే ఈ పుస్తకానికి తొలిపలుకులు రాసిన కేంద్రమంత్రి శ్రీజైపాల్‌రెడ్డిగారికి, బిజెపి జాతీయ పూర్వాధ్యక్షులు శ్రీవెంకయ్యనాయుడుగార్లకు ధన్యవాదాలు.

నా అన్ని రచనలలాగే శ్రీ కుల్దీప్ నయ్యర్ రచనలను మొదట తెలుగులోకి తేవాలన్న నా మొదటి ప్రయత్నాన్ని కూడా మీరు హర్షించి, మరిన్ని రచనలు చేసేందుకు ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాను.

***యార్లగడ్డ లక్ష్మీప్రసాద్***

# ఉపోద్ఘాతం

నేను జర్నలిస్టును కావాలనుకోలేదు. లాహోర్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయవాద పరీక్ష పాసయ్యాక నేను పుట్టిన ఊరు సియాల్‌కోట్‌లో న్యాయవాద వృత్తి ప్రారంభించాలనుకున్నాను. కాని చివరి సంవత్సరం పరీక్ష రాసేటప్పటికి భారతదేశ విభజన జరిగిపోయింది.

దేశ విభజన జరిగిన తర్వాత చాలా మందితోపాటు నేను సియాల్‌కోట్ నుంచి సరిహద్దు దాటి అమృత్‌సర్‌కు చేరుకున్నాను. పరిస్థితులు సద్దుమణిగిన తర్వాత తిరిగి మా ఊరు వెళ్లాలనుకున్నాను. కాని అలా జరగనే లేదు. ఉద్యోగం వెతుక్కుంటూ ఢిల్లీ రావల్సి వచ్చింది. గుమాస్తా ఉద్యోగం ఎక్కడైనా దొరికేదే కాని నేను గుమాస్తా కావాలని ఎన్నడూ అనుకోలేదు. ఆ సమయంలో ఒక ముస్లిం వ్యాపారి తాను నడుపుతున్న ఒక ఉర్దూ వార్తాపత్రికకు హిందూ జర్నలిస్టు కోసం వెతుకుతున్నాడు. తన అవసరాలు నేను తీర్చగలనని నన్ను చూడగానే అతడికి అనిపించింది. పత్రికలో ఉద్యోగం చేయడంతోపాటు తన ఇద్దరు పిల్లలకు లెక్కలు, ఇంగ్లీషు కూడా చెప్పమన్నాడు. ఆయన నడుపుతున్న వార్తాపత్రిక పేరు అంజామ్ (అంతం). ఒక రకంగా నా పత్రికా వృత్తి 'అంతం' నుంచి ప్రారంభమైంది. నా ప్రారంభం ఒక అంతం నుంచి మొదలైంది.... అని అందరికీ చెప్పడం నాకెంతో ఇష్టం.

నన్ను తీసుకోవడం వెనుక మా యజమాని అసలు ఉద్దేశం వేరే ఉన్నదని నాకు తర్వాత అర్థమైంది. ఈ ఉద్దేశంతోనే ఆయన నన్ను తన పత్రికలో సహాయ సంపాదకుడుగా నియమించాడు. పాకిస్తాన్‌కు వలసవెళ్లిన తన సోదరుడి ఆస్తిని స్వాధీనపరచుకునేందుకు తనకు నేను సహాయపడతానని ఆయన భావించాడు. నేను సహాయ సంపాదకుడి హోదాలో పునరావాస మంత్రిత్వ శాఖకు వెళితే ఈ పని సులభంగా అవుతుందని ఆయన అనుకున్నారు. సహాయ సంపాదకుడిగా విజిటింగ్ కార్డు ఉండడంతో మంత్రిత్వ శాఖ లోపలికైతే వెళ్లగలిగాను కాని పని మాత్రం కాలేదు. మా యజమాని సోదరుడి ఆస్తి శత్రువు ఆస్తిగా గుర్తించినందువల్ల దాన్ని ఆయన పేరుపై బదిలీ చేసే అవకాశమే లేదని సంబంధిత అధికారి స్పష్టంగా చెప్పారు.

చేసేదేమి లేక ఈ విషయాన్ని మా యజమానికి చెప్పాను. నావల్ల పనికాదని అనుకోవడంతో అయన నన్ను ఉద్యోగం నుంచి తొలగించాడు. బహుశా మరొకరిని



ఈ పనికోసం నియమించి తన సోదరుడి ఆస్తిని చేజిక్కించుకునేందుకు ప్రయత్నించాలనుకున్నాడేమో! నేను పనిచేస్తున్న బల్లిమరాన్ ప్రాంతంలోనే 'వహదాత్' అన్న సాయంకాల పత్రికలోనే నాకు మరో ఉద్యోగం దొరికింది. ఒక హాలులో నేను కూర్చుని పనిచేసేవాడిని. ఇదే హాలులో ఒక మూల ఒక మంచంపై ఒక వృద్ధుడు పడుకొని నిరంతరం దగ్గుతూ కనిపించేవాడు. 'ఈయనెవరయ్యా బాబూ' అని నాతోపాటు పనిచేసే సహచరుడిని అడిగాను. అతడు ఆశ్చర్యపోయి 'ఆయన మీకు తెలియదా.... ఆయనే ప్రముఖ కవి మౌలానా హస్రత్ మోహానీ' అని చెప్పాడు.

అంతకు ముందు మోహానీ ఎవరు తెలియకపోయినా ఆయన కవిత్వం అంటే నేను బాగా ఇష్టపడేవాడిని. మోహానీతో పరిచయం ఏర్పడ్డ తర్వాత ఆయన క్రమేణా నన్ను కుటుంబ సభ్యుడిగా చూడడం ప్రారంభించారు. భారతదేశంలో ఉర్దూకు భవిష్యత్ లేదని, నేను ఇంగ్లీషు వార్తా పత్రికలో చేరడం మంచిదని ఆయనే నాకు సలహా ఇచ్చారు.

కొద్ది రోజుల్లోనే నేను ఆయన సలహా పాటించి అమెరికా వెళ్ళాను. ఆ రోజుల్లో వీసా సులభంగా లభించేది. ఓడ మీద ప్రయాణించడానికి పెద్దగా ఖర్చయ్యేది కాదు. అమెరికాలో పచ్చిక కోయడం, కిటికీలను తుడవడం, భోజనం వడ్డించడం లాంటి పనులు చేస్తూ చదువుకున్నాను. చికాగో సమీపంలో ఉన్న ఎవాన్‌స్టన్‌లోని నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో జర్నలిజంలో ఎం.ఎస్‌సి. డిగ్రీ సంపాదించాక ఢిల్లీ తిరిగి వచ్చాను. భారత ప్రభుత్వంలోని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) లో నాకు ఉద్యోగం లభించింది. జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం మొదటి పంచవర్ష ప్రణాళిక అమలు చేయడం ప్రారంభించిన రోజులవి.

పిఐబి ఉద్యోగంలో భాగంగా హోంమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ వద్ద సమాచార అధికారిగా కొన్నేళ్లు పనిచేశాను. ఆయన చనిపోయిన తర్వాత లాల్ బహదూర్‌శాస్త్రి వద్ద సమాచార అధికారిగా ఉద్యోగం చేశాను. ప్రభుత్వంలో నేను పనిచేసిన కాలంలోనే కొన్ని చారిత్రకమైన ఘటనలకు సాక్షిగా ఉన్నాను. వాటి గురించి నేను ఈ పుస్తకంలో వివరించాను. భాషా బిల్లు ప్రవేశపెట్టడం వెనుక నేపథ్యం ఈ ఘటనల్లో ప్రధానమైంది. ఇంగ్లీషు స్థానంలో హిందీని అధికార భాషగా మారుస్తూ లాల్ బహదూర్‌శాస్త్రి ఒక సర్క్యులర్ జారీ చేయడంతో హిందీ భాషేతర ప్రజల్లో కలవరం చెలరేగింది. హిందీ భాషేతర ప్రజల అంగీకారం లేకుండా హిందీని అధికార భాషగా చేయబోమని నెహ్రూ హామీ ఇచ్చారు. ఆ తర్వాత భాషా బిల్లు ప్రవేశపెట్టడం అవసరమైంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=727**

* * *

**Read other books of Dr. Yarlagadda Lakshmi Prasad @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=183**